GSTIN:36FDKPS1308P1ZX
# టీ-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
TMEDIA 11వ వార్షికోత్సవం 2016 - 2026 ధన్యవాదాలు!
ఈపేపర్, www.tmedia.net.in | యూట్యూబ్ ఫేస్‌బుక్ ఎక్స్ ఇన్‌స్టాగ్రామ్
వార్తలు | వీడియోలు | ఫోటోలు | ఇంటర్వ్యూలు | ప్రజా సమస్యలు | ప్రత్యేక కథనాలు | విశ్లేషణలు
సోమవారం 05/10/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## పేర్లు తొలగించాలంటూ ప్రింటెడ్ దరఖాస్తులు

- అనుమానాలు రేకెత్తిస్తున్న ఫారం-7



**టీ మీడియా, అక్టోబర్ 4, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఫారం-6 దరఖాస్తులు వస్తాయని ఎదురు చూస్తున్న తరుణంలో మరో కొత్త సమస్య ఎదురైంది. అనేక ప్రాంతాల్లో ఓటర్ల జాబితాలో వివిధ వ్యక్తుల పేర్లు తొలగించాలంటూ దరఖాస్తులు వస్తుండటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

సర్?లో భాగంగా రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఎవరి పేర్లు (మిగతా 2లో)

# రూ.50 వేల కోట్ల భూమిపై పెద్దల కన్ను

- రాత్రికి రాత్రే ప్రహరీ నిర్మాణాలు
- రాజీ పేరుతో చేజిక్కించుకునే యత్నాలు

**టీ మీడియా, అక్టోబర్ 4, హైదరాబాద్ బ్యూరో:** రాజధాని హైదరాబాద్‌లో భూముల విలువలు ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో దశాబ్దాల కిందట సామాన్యులు కొనుగోలు చేసిన ఇళ్ల స్థలాలపై పెద్దల కన్ను పడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కష్టపడి సంపాదించిన డబ్బుతో స్థలాలు కొనుగోలు చేసి, వాటిపై ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న మధ్యతరగతి కుటుంబాలను సైతం భయాందోళనలకు గురిచేస్తున్నారని భాగ్యనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సభ్యులు ఆరోపిస్తున్నారు.కూకట్‌పల్లి సర్వే నంబర్ 1007లోని సుమారు 286 ఎకరాల భూమి వివాదం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత మార్కెట్ విలువల ప్రకారం ఈ భూమి విలువ రూ.50 వేల కోట్లకు పైగా ఉండవచ్చని సొసైటీ వర్గాలు చెబుతున్నాయి. ఈ భూమిపై హక్కులు, పాత పత్రాలు, కోర్టు వివాదాలు కొనసాగుతుండగానే ప్రహరీ నిర్మాణాలు చేపట్టడం పట్ల సభ్యులు అభ్యంతరం



వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే కొంతమంది స్థల యజమానులు ఇళ్లు నిర్మించుకుని నివసిస్తుండగా, వారిపై ఒత్తిళ్లు వస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. కేసులు ఉపసంహరించుకుంటే రాజీ చేసుకుంటామంటూ మధ్యవర్తుల ద్వారా బేరసారాలు సాగుతున్నాయని సొసైటీ సభ్యులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే సుమారు 22 ఎకరాలకు సంబంధించి రాజీ జరిగినట్లు సమాచారం ఉందని, మిగిలిన భూములపైనా ఇదే తరహా ఒత్తిళ్లు కొనసాగుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు.

### ఆరు దశాబ్దాల నాటి సొసైటీ

హైదరాబాద్‌లో నివేశన స్థలాల కోసం చిరుద్యోగులు, మధ్యతరగతి కుటుంబాలు కలిసి 1961లో భాగ్యనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసినట్లు సొసైటీ రికార్డులు, సభ్యులు చెబుతున్నారు. సొసైటీ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి సర్వే నంబర్ 1007లో 286 ఎకరాల భూమిని కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టారు.భూమికి హక్కుదారుగా పేర్కొంటున్న నవాబ్ రియాజ్ యార్ జంగ్ నుంచి 1974లో కొనుగోలుకు సొసైటీ ప్రయత్నించింది. ఆయన వారసుల నుంచి అగ్రిమెంట్ పొందినప్పటికీ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో జాప్యం జరిగినట్లు సభ్యులు చెబుతున్నారు.తదుపరి కోర్టు ప్రక్రియల ద్వారా 1991 నుంచి 1998 మధ్యకాలంలో 70 ఎకరాలు, 50 ఎకరాలు, 25 ఎకరాలు, 22 ఎకరాల చొప్పున మొత్తం 167 ఎకరాలు రిజిస్ట్రేషన్ జరిగినట్లు సొసైటీ వర్గాలు పేర్కొంటున్నాయి. మరో 119 ఎకరాల రిజిస్ట్రేషన్ మాత్రం పూర్తికాలేదని చెబుతున్నారు.కొంతభాగంలో సొసైటీ సభ్యులు ఇళ్లు నిర్మించుకుని నివసిస్తుండగా, మరికొంత భూమి ఖాళీగా ఉందని సమాచారం.

### హైటెక్ సిటీతో పెరిగిన విలువ

మాదాపూర్‌లో హైటెక్ సిటీ అభివృద్ధి చెందడంతో చుట్టుపక్కల భూముల ధరలకు భారీగా డిమాండ్ ఏర్పడింది. హైటెక్ సిటీకి సమీపంలో ఉన్న సొసైటీ భూములపైనా రియల్ ఎస్టేట్ వర్గాల దృష్టి పడిందని సభ్యులు ఆరోపిస్తున్నారు.ఈ భూములకు సంబంధించి కొన్ని పాత పత్రాలు తెరపైకి వచ్చినట్లు సొసైటీ సభ్యులు చెబుతున్నారు. రియాజ్ యార్ జంగ్ తన వద్ద పనిచేసిన వ్యక్తికి భూమిని ఇచ్చినట్లు, అనంతరం ఆ భూమి మరొకరి పేరుకు బదలాయించినట్లు పేర్కొంటున్న పత్రాలు ఉన్నాయని వారు చెబుతున్నారు.అదేవిధంగా 'హషీమ్ అలీ' అనే వ్యక్తి పేరుతో ఉన్నట్లు చెబుతున్న అన్‌రిజిస్టర్డ్ పత్రాలు, అనంతరం సహారా రియల్ ఎస్టేట్ సంస్థకు బదలాయింపులు, ఆ తర్వాత ప్రైమ్ ప్రాపర్టీస్‌కు మార్పిడి వంటి అంశాలు వివాదంలో కీలకంగా ఉన్నాయని సొసైటీ వర్గాలు పేర్కొంటున్నాయి.అయితే ఈ పత్రాల ప్రామాణికత, వాటి ఆధారంగా ఏర్పడిన హక్కులపై తుది నిర్ణయం న్యాయస్థానాల పరిధిలోనే ఉందని స్పష్టం చేయాల్సి ఉంది.

### విభజన తర్వాత మారిన పరిణామాలు

2014లో రాష్ట్ర విభజన అనంతరం ఈ భూ వివాదం కొత్త మలుపు తిరిగిందని సొసైటీ సభ్యులు చెబుతున్నారు. తమ భూములపై హక్కులను (మిగతా 2లో)

# ప్రివిలేజ్ ఫీజు బాదుడు



- 5నుంచి బార్లు బంద్

**టీ మీడియా, అక్టోబర్ 4, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రంలోని బార్ అండ్ రెస్టారెంట్ల నుంచి భారీగా డబ్బులు దండుకునే కాం గ్రెస్ ప్రభుత్వం కొత్త పథకాన్ని రచించింది. 'ప్రివిలేజ్ సెస్' పేరిట ఏటా ఒక్కో బార్ యజమాని నుంచి అడ్డగోలుగా 8 నుంచి 20 శాతం (సుమారు రూ.30 లక్షలు) వరకు అదనంగా వసూలు చేసేందుకు స్కెచ్ వేసింది. దీనిపై తెలంగాణ రాష్ట్ర బార్ అండ్ రెస్టారెంట్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేస్తున్నది. సర్కార్ తీరును నిరసిస్తూ సోమవారం (5వ తేదీ) నుంచి బార్ అండ్ రెస్టారెంట్లను మూసివేయనున్నట్టు ప్రకటించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 1,200లకుపైగా బార్ అండ్ రెస్టారెంట్లు బంద్ (మిగతా 5లో)




# మెడికవర్ ఆస్పత్రిలో వరుస మరణాల కలకలం..

- రెండు రోజుల్లో 15 మంది మృత్యువాత

**టీ మీడియా, అక్టోబర్ 4, హైదరాబాద్ బ్యూరో :** సికింద్రాబాద్‌లోని మెడికవర్ ఆస్పత్రిలో వరుస మరణాలు కలకలం రేపుతున్నాయి. ఒక్క సెప్టెంబర్ 22న ఏడుగురు రోగులు మృతిచెందారని, రెండు రోజుల వ్యవధిలో మొత్తం 15 మంది ప్రాణాలు కోల్పోయారని తెలుస్తోంది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.

సెప్టెంబర్ 22న మెడికవర్ ఆస్పత్రిలో అక్తా తునిసా, జి. అరుణదేవి, చంద్రకళ, దుంపాల మాణిక్యమ్మ, కృష్ణ జంగయ్య, జి. మేరీ ఫాతిమా, అల్లాచెరువు వెంకటగిరి ప్రసాద్ అనే ఏడుగురు రోగులు మృతిచెందినట్లు సమాచారం.

### ఠాగూర్ సినిమా తరహాలో భారీగా వసూళ్లు?

ఠాగూర్ సినిమా తరహాలో అక్తా తునిసా అనే రోగికి సెప్టెంబర్ 21న బ్రెయిన్ డెడ్ అయినప్పటికీ.. చికిత్స పేరుతో ఆమె కుటుంబం నుంచి రూ.10 లక్షలు వసూలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. అనంతరం ఆమె మృతిచెందినట్లు ఆస్పత్రి సిబ్బంది తెలిపారని




పేర్కొంటున్నారు. చికిత్సకు తొలుత రూ.10 లక్షల ప్యాకేజీ మాట్లాడుకుని.. ఆ తర్వాత రూ.30 లక్షలు చెల్లిస్తేనే డిశ్చార్జ్ చేస్తామని చెప్పినట్లు మరికొందరు ఆరోపిస్తున్నారు.

ఈ వ్యవహారంపై రోగుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రికి చికిత్స కోసం వచ్చినవారి నుంచి భారీగా నగదు వసూలు చేస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు. వరుస మరణాలు, చికిత్సకు సంబంధించిన వసూళ్లపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఏపీలో 3 లక్షల ఇళ్లకు శ్రీకారం

- బుర్రిపాలెం వేదికగా మరో కీలక అడుగు

**టీ మీడియా, అక్టోబర్ 4, తెనాలి :** ఆంధ్రప్రదేశ్‌లో పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం మరో కీలక కార్యక్రమాన్ని ప్రారంభించింది. గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని బుర్రిపాలెం వేదికగా కొత్తగా మంజూరైన 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణానికి ఆధునిక సాంకేతికతను ఉపయోగించే దిశగా 3డి కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీ పైలట్ ప్రాజెక్ట్‌కు కూడా శ్రీకారం చుట్టారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ,, ఏపీ ప్రభుత్వం కలిసి ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నాయి.

### 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్ 2.0 కింద ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం ఇటీవల 3 లక్షల ఇళ్లను మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని మరిన్ని ఇళ్లు మంజూరు చేయాలని కోరగా ఈ కేటాయింపు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ ఇళ్ల నిర్మాణానికి బుర్రిపాలెంలో



జరిగిన కార్యక్రమం ద్వారా అధికారికంగా పనులు ప్రారంభమయ్యాయి. పేద కుటుంబాలకు సొంత ఇల్లు అందించడంతో పాటు, గ్రామీణ గృహ నిర్మాణంలో వేగాన్ని పెంచడం ప్రభుత్వ లక్ష్యంగా ఉంది.

### ఇప్పటికే 5.50 లక్షల ఇళ్లు అందజేత

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 5.50 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అందించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. గత ఏడాది నవంబర్‌లో 3 లక్షల ఇళ్లకు సామూహిక గృహప్రవేశాలు నిర్వహించగా, ఈ ఏడాది మార్చిలో మరో 2.50 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అందించినట్లు సమాచారం. ప్రస్తుతం మరో 4.20 లక్షల ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. వీటిని వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

### 3డి టెక్నాలజీతో ఇళ్ల నిర్మాణం

ఈ కార్యక్రమంలో మరో ప్రత్యేక ఆకర్షణ 3డి కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీ. బుర్రిపాలెం, ఒబులనాయుడుపాలెం గ్రామాల్లో మొత్తం 175 ఇళ్లను ఈ సాంకేతికతతో (మిగతా 4లో)

# పేర్లు తొలగించాలంటూ ప్రింటెడ్ దరఖాస్తులు

(మొదటి పేజీ తరువాయి)
తొలగించాలో పేర్కొంటూ ప్రింటెడ్? ఫారం–7 పత్రాలు లభించడం చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్? పరిధిలోని ముషీరాబాద్? నియోజకవర్గంలోని పోలింగ్? బూత్? పరిధిలో మూడు రోజుల కిందట ఈ పత్రాలు లభించాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్?రెడ్డికి కాంగ్రెస్? పార్టీ ఎన్నికల విభాగం నేతలు ఫిర్యాదు చేశారు.

ఈ పత్రాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి?
రాజధాని నగరంలోని బహదూర్?పుర నియోజకవర్గంలో ప్రింటెడ్? పారం–7 పత్రాలు శుక్రవారం దర్శనమిచ్చాయి. తాజాగా శనివారం గోషామహల్? నియోజకవర్గంలోనూ లభించాయి. దీంతో అసలు ఈ పత్రాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి. ఎవరు వీటిని ప్రింట్? చేస్తున్నారు. బీఎల్?వోలకు ఎవరు ఇస్తున్నారు. ఎవరైనా ప్రణాళిక ప్రకారం చేస్తున్నారా అనే అనుమానం రాజకీయ పార్టీల్లో నెలకొంది.

ఫారం–7 మాత్రమే ఎందుకంటే
ఫారం–6ను వినియోగించి కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. అదే ఫారం–8 ను వినియోగించి అడ్రస్?లో మార్పులు, పేర్లలో తప్పులను సరిచేసుకొనే అవకాశం ఉంది. అయితే ఫలానా వ్యక్తి ఓటును తొలగించాలని దరఖాస్తు చేసుకోవాలంటే ఫారం–7ను వినియోగించుకోవాల్సి ఉంటుంది. సంబంధిత ఓటరుపై అనుమానం కలిగినా, అది నకిలీ ఓటు లేదా డూప్లికేట్? ఓటు అని సందేహం కలిగినా, సంబంధిత ఓటరు మృతి చెందినా, వ్యక్తులు సంబంధిత చిరునామాలో లేకపోయినా ఇలా అనేక కారణాలతో ఫారం–7 ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.
నిర్ధారించుకున్నాక జాబితా నుంచి తొలగింపు దరఖాస్తు చేసుకున్న తర్వాత వీటిని అధికారులు పరిశీలిస్తారు. ఆపై నిర్ధారించుకున్న తర్వాత సంబంధిత ఓటరు పేరును జాబితా నుంచి తొలగిస్తారు. సాధారణంగా బీఎల్?వోలకు ఇచ్చే ఫారాలు చేతిరాతతో ఉంటాయి. అయితే ఇక్కడి లభించిన వాటిలో తొలగించాల్సిన ఓటరు వివరాలను ఫారం–7లో ప్రింట్? చేసి వాటిని కట్టలు కట్టలుగా తెచ్చి బీఎల్?వోలకు ఇస్తుండటంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అవగాహన ఉన్న బీఎల్?వోలు ఎవరూ ఇలాంటి ప్రింటెడ్? పారాలను తీసుకోరు.

29 వేల దరఖాస్తులు
ఈ విషయం తెలియని వారు స్వీకరించి ముందుకువెళ్లే అవకాశం ఉంది. అలా జరగడంతోనే ఈ విషయం వెలుగులోకి వచ్చింది. గ్రేటర్? హైదరాబాద్? పరిధిలోని ఈ తరహా ఘటనలు బయటకు వస్తుండటంతో ఎన్నికల అధికారులు దృష్టి సారించారు. ముషీరాబాద్? నియోజకవర్గంలో జరిగిన ఘటనపై విచారణకు ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటిక వరకు ఫలానా వారి ఓట్లను తొలగించాలంటూ ఎన్నికల అధికారులకు దాదాపుగా 29 వేల దరఖాస్తులు అందాయి.

వీటిని విచారించి ఆ ఓటర్లను తొలగించాలా వద్దా అనే విషయంపై వారు నిర్ణయం తీసుకుంటారు. అయితే అందులోనూ ప్రింటెడ్? దరఖాస్తులు ఏవైనా ఉన్నాయా అని ఓ ప్రధాన రాజకీయ పార్టీ అనుమానం వ్యక్తం చేస్తోంది. ఈ ప్రింటెడ్? ఫారం–7లో ఏ ఓటరు పేరును తొలగించాలని అనుకుంటున్నారో వారి పేరు, నియోజకవర్గం, చిరునామా ముద్రించి ఉంటున్నాయి.

వారిపై క్రిమినల్ కేసులు వేయాలి
దరఖాస్తుదారు వివరాలు ఉండటం లేదు. కొన్నింటిలో మాత్రమే ఉంటున్నాయి. ఈ విషయంపై పీసీసీ ఎన్నికల విభాగం అధికారులు సీఈవోకు ఫిర్యాదు చేశారు. తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లోనూ ఇదే తరహా పత్రాలు అందాయి. దీంతో ఈ విషయంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి దీనికి పాల్పడిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు వేయాలని సంబంధిత పార్టీ నేతలు ఎన్నికల అధికారులకు వినతి పత్రం అందించారు.

# రూ.50 వేల కోట్ల భూమిపై పెద్దల కన్ను

(మొదటి పేజీ తరువాయి)
పరిరక్షించుకునేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ వివిధ స్థాయిల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు.ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన అనుమతుల విషయంలోనూ అడ్డంకులు ఎదురయ్యాయని సొసైటీ సభ్యులు చెబుతున్నారు. తమకు సంబంధించిన భూములపై వివాదం కొనసాగుతుండగానే ప్రత్యామ్నాయ పత్రాల ఆధారంగా హక్కులు పొందేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు.

### కోర్టు వివాదం మధ్యలోనే ప్రహరీ నిర్మాణమా?
286 ఎకరాల భూమికి సంబంధించి కోర్టుల్లో వివాదాలు కొనసాగుతున్న సమయంలో ప్రహరీ నిర్మాణాలు చేపట్టడంపై సొసైటీ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ప్రహరీ నిర్మాణానికి సంబంధించి సుప్రీంకోర్టును ఆశ్రయించినట్లు, నిర్మాణాలకు అనుమతి లభించిందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అయితే భూమిపై తుది టైటిల్ హక్కు ఎవరికి అన్న అంశం పూర్తిగా తేలకముందే ప్రహరీ నిర్మాణాలు చేపట్టడం ఎలా సాధ్యమైందన్నదే సొసైటీ సభ్యుల ప్రధాన ప్రశ్న.
రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపట్టడం, భారీ స్థాయిలో సామగ్రిని తరలించడం వెనుక అధికార యంత్రాంగం నుంచి ఎలాంటి అనుమతులు లభించాయన్న అంశంపైనా సమగ్ర విచారణ జరపాలని వారు కోరుతున్నారు.

### ఎకరా రూ.150–200 కోట్లు?
ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఎకరా భూమి ధర రూ.150 కోట్ల నుంచి రూ.200 కోట్ల వరకు పలుకుతోందని స్థానిక రియల్ ఎస్టేట్ వర్గాలు చెబుతున్నాయి. ఆ లెక్కన 286 ఎకరాల విలువ రూ.40 వేల కోట్ల నుంచి రూ.57 వేల కోట్లకు పైగా ఉండే అవకాశం ఉంది.ఇంత భారీ విలువైన ఆస్తిపై వివాదం నెలకొనడంతో సొసైటీ సభ్యుల్లో ఆందోళన మరింత పెరిగింది. ఇప్పటికే వృద్ధాప్యంలో ఉన్న పలువురు సభ్యులు, మరణించిన సభ్యుల వారసులు తమ హక్కుల కోసం న్యాయపోరాటం కొనసాగిస్తున్నారని వారు చెబుతున్నారు.

### రాజీ పేరుతో ఒత్తిళ్లా?
కోర్టు కేసులు ఉపసంహరించుకుంటే రాజీ చేసుకుంటామంటూ కొంతమంది మధ్యవర్తుల ద్వారా సంప్రదింపులు జరుగుతున్నాయని సొసైటీ సభ్యులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికే 22 ఎకరాలకు సంబంధించి రాజీ జరిగినట్లు సమాచారం ఉందని, అదే తరహాలో మిగిలిన భూముల విషయంలోనూ ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు చెబుతున్నారు.కోర్టుల్లో పోరాడే ఆర్థిక స్తోమత లేని వృద్ధులను, వారి వారసులను ఒత్తిడికి గురిచేసి భూములు తీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి" అని సొసైటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఫిర్యాదులపై ఎందుకు విచారణ లేదు?
భూ వివాదంపై కింది స్థాయి అధికారుల నుంచి ఉన్నతాధికారుల వరకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేదని సొసైటీ సభ్యులు ఆరోపిస్తున్నారు.తమ ఫిర్యాదులపై కనీసం సమగ్ర విచారణ జరపకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని వారు అంటున్నారు. భూమికి సంబంధించిన పాత రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, రెవెన్యూ రికార్డులు, కోర్టు ఉత్తర్వులు, నిర్మాణ అనుమతులు తదితర అంశాలపై స్వతంత్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు.

### అనుమానాస్పద మరణంపై కూడా ప్రశ్నలు
రియాజ్ యార్ జంగ్ వారసుడిగా సొసైటీ సభ్యులు గుర్తిస్తున్న వ్యక్తి ఇటీవల అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందినట్లు వారు చెబుతున్నారు. ఈ మరణంపై కూడా అనుమానాలు ఉన్నాయని, సమగ్ర దర్యాప్తు జరగాలని కోరుతున్నారు.అయితే ఈ అంశానికి సంబంధించి అధికారిక దర్యాప్తు వివరాలు, మృతికి సంబంధించిన ఖచ్చితమైన కారణాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

### సమగ్ర విచారణే మార్గం
రూ.వేల కోట్ల విలువైన భూమి వివాదంలో సామాన్యుల హక్కులు దెబ్బతినకుండా ప్రభుత్వం, రెవెన్యూ యంత్రాంగం, జీహెచ్ఎంసీ, రిజిస్ట్రేషన్ శాఖలు సమన్వయంతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

# వృద్ధులకూ ఫ్రీ బస్సు..

● తెలంగాణలో త్వరలో కొత్త పథకం

**టీ మీడియా, అక్టోబర్ 4, హైదరాబాద్ బ్యూరో :**
'మహాలక్ష్మి' పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న తెలంగాణ ప్రభుత్వం.. సీనియర్ సిటిజన్లకూ అదే తరహాలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అందించే అంశాన్ని పరిశీలిస్తోంది. వృద్ధుల నుంచి వస్తున్న అభ్యర్థనలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారవాణాపై వారికున్న ఆధారాన్ని దృష్టిలో ఉంచుకుని సాధ్యాసాధ్యాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఏపీలో 25 శాతం రాయితీ
ఆంధ్రప్రదేశ్‌లో 60 ఏళ్లు నిండిన వృద్ధులకు ఏసీ సర్వీసులతో పాటు అన్ని బస్సుల్లో టికెట్ చార్జీపై 25 శాతం రాయితీ అమలులో ఉంది. దీనికి భిన్నంగా తెలంగాణలో సీనియర్ సిటిజన్లకు పూర్తిగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అయితే పల్లె వెలుగు నుంచి ఎక్స్‌ప్రెస్ సర్వీసుల వరకు అన్ని రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని వర్తింపజేయాలా? ఇతర జిల్లాలకు వెళ్లే ప్రయాణాలకూ అవకాశం కల్పించాలా? అనే అంశాలపైనా స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాల్సి ఉంటుంది.

ఆర్టీసీపై అదనపు భారం
మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అమలు చేస్తున్న



నేపథ్యంలో టీజీఎస్ఆర్టీసీపై ఇప్పటికే ఆర్థిక భారం ఉంది. ఈ నేపథ్యంలో వృద్ధులకూ ఉచిత ప్రయాణం కల్పిస్తే సంస్థపై మరింత భారం పడనుంది. సీనియర్ సిటిజన్ల ఉచిత ప్రయాణానికి అయ్యే వ్యయాన్ని ప్రభుత్వం ఏ విధంగా భర్తీ చేస్తుంది? ఎంత మొత్తాన్ని కేటాయించాల్సి వస్తుంది? అన్నది కీలకంగా మారనుంది. మహిళల ఉచిత ప్రయాణానికి ప్రభుత్వం ఆర్టీసీకి నిధులు చెల్లిస్తున్న తరహాలోనే వృద్ధుల ప్రయాణానికి కూడా ప్రత్యేకంగా నిధులు కేటాయించాల్సి ఉంటుంది.

# ప్రభుత్వ బడిలో ఒకేఒక్కడు..



● అతడి కోసం రోజూ బడికి టీచర్!

**టీ మీడియా, అక్టోబర్ 4, హైదరాబాద్ బ్యూరో :**
పాఠశాల అంటే పిల్లల కేరింతలు, ఆటపాటలు, సందడితో కళకళలాడాలి. కానీ నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మేడంపల్లి గిరిజన ఆశ్రమ ప్రాథమిక పాఠశాలలో ఇందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది. పాఠశాలలో ప్రస్తుతం ఒక్క విద్యార్థి మాత్రమే చదువుతున్నాడు. అతడికి బోధించేందుకు ఒక్క ఉపాధ్యాయుడు విధులు నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలలో ఒకటో తరగతిలో చేరిన ఒక్క విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయుడు నిత్యం పాఠశాలకు హాజరవుతూ బోధిస్తున్నారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ బోధనలో నిర్లక్ష్యం చేయకుండా తన బాధ్యతను నిర్వర్తిస్తున్నారు.
మేడంపల్లి గిరిజన ఆశ్రమ ప్రాథమిక పాఠశాలలో రెండేళ్ల క్రితం 13 మంది విద్యార్థులు ఉండేవారు. గత ఏడాది ఆ సంఖ్య 8కి తగ్గింది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఏకంగా ఒక్క విద్యార్థికే పరిమితమైంది. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గిపోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చదివించేందుకు ఆసక్తి చూపుతుండటంతోనే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య భారీగా తగ్గిందని స్థానికులు చెబుతున్నారు. దీంతో ఒకప్పుడు విద్యార్థులతో సందడిగా ఉండే పాఠశాల ప్రస్తుతం ఒక్క విద్యార్థితోనే కొనసాగాల్సిన పరిస్థితి ఏర్పడింది.
ఒక్క విద్యార్థి ఉన్నప్పటికీ పాఠశాలను కొనసాగిస్తూ ఉపాధ్యాయుడు బోధించడం అభినందనీయమే అయినా.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గుతోంది? తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు ఎందుకు వెళు న్నారు? అనే అంశాలపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. పాఠశాలలో మళ్లీ విద్యార్థుల సంఖ్య పెరిగేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్య, మౌలిక వసతులపై నమ్మకం కలిగించే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# డా. సృజనకు నివాళి అర్పిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ




**టీ మీడియా ,అక్టోబర్ 4 ,అమరచింత:**
సంగారెడ్డి మెడికో విద్యార్థిని డాక్టర్ సృజన హత్య గావించబడిన సంఘటనకై డాక్టర్ సృజనకు న్యాయం జరగాలని అమరచింత పట్టణ వాసులు ఆదివారం సాయంత్రం కొవ్వొత్తులతో అమరచింత పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించి గాంధీ కూడలి లో నివాళి అర్పించారు .ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అమరచింతకు చెందిన రవి ఈ దుర్ఘటనకు పాల్పడినట్లు నిందితుడుగా పోలీసులు మీడియా తెలుపుతున్న కథనం ప్రకారంగా అమరచింత ప్రాంతం ఎక్కడ అన్యాయం జరిగిన స్పందిస్తుందని ఈ దుర్ఘటన చేసిన వ్యక్తి అమరచింత వాసి అయిన కూడా అమరచింత నిలదీస్తుందని ఒక వేళ నిందితుడుగా ఉన్న రవి హత్య చేస్తే రవికి కఠిన శిక్ష పడాలని డాక్టర్ సృజన కుటుంబానికి న్యాయం జరగాలని తెలిపారు. ప్రేమ పేరుతో మోసం చేసి ప్రాణాలు తీయడం చాలా దారుణం అని అమరచింత ప్రజలందరం కూడా డా సృజనకు నివాళి అర్పించడమే కాకుండా ఆ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అమర చింత ప్రజా ప్రతినిధులు, నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు యువకులు స్వచ్ఛంద సంస్థల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం చుట్టూ అక్రమ మైనింగ్ మాఫియా

- ఖనిజాల తవ్వకాలతో కోట్ల రూపాయల అక్రమార్జన
- అధికారులు, రాజకీయ నేతల సహకారం?



**టీ మీడియా, అక్టోబర్ 4, ఖమ్మంబ్యూరో:**
ఖమ్మం మున్సిపల్ పరిధిలోని వెలుగుమట్ల అక్రమ మైనింగ్ వ్యవహారం వెనుక బడా రాజకీయ మాఫియా ఉన్నట్లు తెలుస్తోంది. కోట్ల రూపాయల విలువైన ఖనిజాన్ని కొల్లగొట్టినప్పటికీ, మంత్రి తుమ్మల ఆదేశాలు ఉన్నా విచారణ పేరుతో అధికారులు చర్యలు తీసుకోవడంలో జాప్యం చేయడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నగరం నడిబొడ్డునే కాకుండా, నాలుగు వైపులా మైనింగ్ మాఫియా కార్యకలాపాలు సాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. అధికారులు, రాజకీయ నాయకుల సహకారంతోనే ఈ వ్యవహారం కొనసాగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.
నగరంలోని నివాసాలు, ఆస్పత్రుల మధ్య ఉన్న లెనిన్ నగర్‌లో ఓ డాక్టర్ వైద్య వృత్తిని వదిలి గుట్టను కరిగించి సైజు రాయి వ్యాపారం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రఘునాథపాలెం, కొణిజర్ల, ఖమ్మం రూరల్‌తో పాటు ఖమ్మం శివార్లలో మట్టి, రాయి మాఫియా ఆగడాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. దశాబ్ద కాలంగా సాగుతున్న ఈ మాఫియా గ్యాంగ్.. అధికారంలో ఎవరున్నా వారి పంచన చేరుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**వెలుగుమట్లలో పరిశీలిస్తే..**
కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో, హైప్రొఫైల్ వ్యక్తుల నివాసాలకు సమీపంలో, రాష్ట్ర, జిల్లా అధికారులు నిత్యం రాకపోకలు సాగించే అర్బన్ ఫారెస్ట్ చుట్టూ ఉన్న విలువైన డోలమైట్, బైరటీస్ ఖనిజాల తవ్వకాలు నాలుగేళ్లుగా ఓ వ్యక్తి ఆధ్వర్యంలో సాగుతున్నట్లు తెలుస్తోంది. సమీపంలోని ఓ ప్లాట్ చుట్టూ ప్రహరీ నిర్మించి, అందులో అక్రమంగా తవ్విన ఖనిజాన్ని నిల్వ చేస్తున్నట్లు సమాచారం. పగటి సమయంలో అందరూ చూస్తుండగానే తవ్వకాలు జరిపి, కాంపౌండ్ ఉన్న స్థలంలో ఖనిజాన్ని నిల్వ చేసి, రాత్రి సమయంలో రవాణా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.
సమీపంలో అనుమతి లేని నారాయణ కళాశాల భారీ క్యాంపస్ ఉంది. అక్కడ వందలాది మంది విద్యార్థులు ఉన్నారు. సమీపంలోని కమ్యూనిటీలో ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి నివాసంతో పాటు మరికొందరు ప్రముఖుల నివాసాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో నిత్యం పోలీసుల నిఘా ఉంటుందని చెబుతున్నప్పటికీ, అక్రమ మైనింగ్ వ్యవహారం అధికారుల దృష్టికి రాకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**మంత్రి తుమ్మల దృష్టికి..**
విలువైన ఖనిజ సంపదపై అక్రమార్కుల కన్ను పడిందని, రాత్రివేళల్లో గుట్టుచప్పుడు కాకుండా ఖనిజాన్ని తరలిస్తున్నారని సమాచారం. జిల్లా కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో జరుగుతున్న మైనింగ్ వ్యవహారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి రావడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.
అక్రమ తవ్వకాలు జరిపిన వారిని అరెస్ట్ చేయాలని, అక్రమంగా ఆర్జించిన సొమ్మును రాబట్టాలని ఆయన అధికారులను ఆదేశించినట్లు సమాచారం.

**కలెక్టర్ హెచ్చరికలు**
అక్రమ మైనింగ్‌ను సహించేది లేదని, తవ్వకాలు జరిపిన వారికి నోటీసులు అందించి భారీగా జరిమానాలు విధిస్తామని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ హెచ్చరించినట్లు సమాచారం.
అక్రమ మైనింగ్ జరిపిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని, అక్రమంగా దోచుకున్న మొత్తాన్ని రాబట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది.
అయితే, అక్రమ మైనింగ్‌లో కీలక సూత్రధారిగా ఉన్న వ్యక్తి గతంలో మంత్రిగా పనిచేసిన వ్యక్తితో, ప్రస్తుతం మంత్రిగా ఉన్న మరో వ్యక్తి బంధువులతో సన్నిహితంగా ఉంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. అక్రమ మైనింగ్‌లో దిట్టగా పేరున్న ఇతను గోదావరి తీరం వెంట బినామీ ఇసుక ర్యాంపులు నిర్వహిస్తున్నట్లు సమాచారం.

(మరికొన్ని వివరాలు మరో కథనంలో..)

# గవర్నర్ కోటాపై కాంగ్రెస్ నేతల నజర్..



- ఎమ్మెల్సీ రేసులో ఉన్నది వీరేనట..!

**టీ మీడియా, అక్టోబర్ 4, హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల భర్తీ అంశం కాంగ్రెస్ పార్టీలో ఆసక్తికరంగా మారింది. మూడు స్థానాల భర్తీకి నోటిఫికేషన్ వెలువడకముందే ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఎమ్మెల్సీ పదవుల కోసం పార్టీ ముఖ్య నేతలతో పాటు ఢిల్లీ స్థాయిలోనూ లాబీయింగ్ మొదలైనట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పలువురు నేతలు ఇప్పటికే.. సీఎం రేవంత్ రెడ్డి అపాయిట్‌మెంట్ కోరినట్లు ప్రచారం.. అంతేకాకుండా.. పీసీసీ అధ్యక్షుడితో కూడా సమావేశం అవుతున్నారని పేర్కొంటున్నారు. అయితే.. గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న మూడు ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి మరో రెండు రోజుల్లో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. దీంతో ఆశావహులు తమకు అవకాశం దక్కేలా పార్టీ పెద్దలను కలుస్తున్నట్లు సమాచారం
ఈసారి ఎమ్మెల్సీ ఎంపికలో సామాజికవర్గాల సమీకరణలు కీలకంగా మారే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇటీవల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను రెడ్డి సామాజికవర్గానికి కేటాయించిన నేపథ్యంలో.. గవర్నర్ కోటాలో బీసీ సామాజికవర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలనే ఆలోచనలో పార్టీ నాయకత్వం ఉన్నట్లు తెలుస్తోంది

**రెండు స్థానాలు బీసీలకు**
మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిని బీసీ సామాజికవర్గాలకు కేటాయించే అంశంపై కాంగ్రెస్‌లో చర్చ జరుగుతున్నట్లు సమాచారం. సామాజిక సమీకరణాలతో పాటు పార్టీకి రాజకీయంగా ఉపయోగపడే నేతలను ఎంపిక చేయాలనే ఆలోచనలో నాయకత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

**పద్మశాలి కోటాపై సిరిసిల్ల సభలోనే హామీ**
పద్మశాలి సామాజికవర్గానికి ఎమ్మెల్సీ అవకాశం కల్పించే అంశంపై ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి సిరిసిల్ల సభలో కీలక ప్రకటన చేసిన విషయం చర్చనీయాంశంగా మారింది. పద్మశాలి సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని పెద్దల సభకు పంపుతామని సిరిసిల్ల సభ వేదికగా సీఎం హామీ ఇచ్చిన నేపథ్యంలో.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకటి ఆ సామాజికవర్గానికి దక్కే అవకాశం ఉందనే చర్చ కాంగ్రెస్‌లో మొదలైంది. పద్మశాలి కోటాలో మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, పున్న కైలాష్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. సీఎం హామీ నేపథ్యంలో ఈ ఇద్దరి పేర్లపై పార్టీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది

**ముదిరాజు కోటాలో ఎమ్మెల్సీ పదవి..**
మరో ఎమ్మెల్సీ స్థానాన్ని ముదిరాజు సామాజికవర్గానికి కేటాయించే అంశాన్ని కాంగ్రెస్ నాయకత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో ముదిరాజు సామాజికవర్గం గణనీయమైన జనాభాను కలిగి ఉండటంతో ఆ వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలనే ఆలోచన పార్టీలో ఉన్నట్లు తెలుస్తోంది.
ముదిరాజు కోటాలో మెదక్ ఎంపీ అభ్యర్థి గా పోటీ చేసిన నీలం మధు పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ఇప్పటికే పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ ముఖ్య నేతలను కలిసి ఎమ్మెల్సీ అవకాశం కోసం తన ప్రయత్నాల్లో ఉన్నారు. అయితే ఎంపీ ఎన్నికల తర్వాతా నీలం మధుకు సీఎం హామీ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ముదిరాజ్ సామాజిక వర్గానికి పెద్దపీత వేయాలని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇది కనుక వర్కౌట్ అవుతుందా లేదా చూడాల్సి ఉంది.

**బీసీ కోటాలో పలువురి పేర్లు**
బీసీ కోటాలో ఎమ్మెల్సీ పదవి కోసం పలువురు నేతల పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. చనగాని దయాకర్, సత్తు మల్లేష్, కౌశిక్ యాదవ్ పేర్లు కూడా పార్టీలో చర్చకు వస్తున్నట్లు సమాచారం..

**మూడో సీటుపై ఆసక్తికర సమీకరణం..**
మూడు స్థానాల్లో మూడో సీటును రెడ్డి సామాజికవర్గానికి కేటాయించే పరిస్థితి వస్తే ఆర్టీఐ కమిషనర్ అయోధ్యారెడ్డి పేరు కూడా రేసులోకి వచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.
మొత్తంగా గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల భర్తీ కాంగ్రెస్‌లో కొత్త రాజకీయ సమీకరణాలకు తెరతీస్తోంది. సామాజికవర్గాల ప్రాతినిధ్యం, పార్టీ విధేయత, రాజకీయ సమీకరణాలు.. ఈ అంశాల ఆధారంగా తుది ఎంపిక ఉండే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.నోటిఫికేషన్ వెలువడిన తర్వాత ఆశావహుల జాబితాపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దీంతో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలపై కాంగ్రెస్‌లో ఉత్కంఠ కొనసాగుతోంది.

# మాజీ మంత్రి జన్మదిన వేడుకలు



**టీ మీడియా, అక్టోబర్ 4 ,పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలోని సుభాష్ చౌక్ లో బిఆర్ఎస్ పట్టణ మండల అధ్యక్షులు వి దిలీప్ కుమార్ రెడ్డి వనం రాములు యాదవ్ ఆధ్వర్యంలో సుభాస్ చంద్రబోస్ చౌరస్తాలో మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ సౌజన్య దిలీప్ కుమార్ రెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రే స్వామి నాయకులు సత్యారెడ్డి పెద్దింటి వెంకటేష్ గోపి బాబు రామకృష్ణ వేణు శేఖర్ గౌడ్ సాయి రెడ్డి శివశంకర్ గౌడ్ వీరబోజచారి సహదేవుడు మధు వడ్డే రమేష్ కిషోర్ బసవరాజ్ గౌడ్ సురేష్ వీరస్వామి నాయుడు ఎర్రం సిద్దు ఎమ్ రాములు శ్రీనివాస్ రెడ్డి భారతి బొజ్జలమ్మ మొగులయ్య వేణు రమేష్ గౌడ్ యాదమ్మ మొగులయ్య అగ్గి రాముడు ఖదీర్ కరణ్ రమేష్ కురుమన్న సంతోష్ సత్యనారాయణ హమాలీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధం విషయంలో భారత్ వ్యూహం మారిందా?

- రష్యా, ఉక్రెయిన్‌తో నేరుగా మాటామంతీ

**టీమీడియా, న్యూఢిల్లీ :**
ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ వైఖరి ఇప్పుడు మరో అడుగు ముందుకు వేసినట్లుగా కనిపిస్తోంది. ఇన్నాళ్లూ యుద్ధానికి ముగింపు పలకాలని, చర్చలు–దౌత్యం ద్వారానే సమస్యకు పరిష్కారం సాధ్యమని చెబుతూ వచ్చిన భారత్.. ఇప్పుడు రష్యా, ఉక్రెయిన్‌తో నేరుగా మాట్లాడుతోంది. ఈ విషయాన్ని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్వయంగా వెల్లడించారు. దీంతో ఉక్రెయిన్ యుద్ధ పరిష్కారంలో భారత్ పాత్రపై మరోసారి చర్చ మొదలైంది. న్యూఢిల్లీలో జరిగిన మ్యూనిక్ లీడర్స్ మీటింగ్?లో జైశంకర్ ఆ విషయాలను వెల్లడించారు. ఉక్రెయిన్–రష్యా యుద్ధంపై భారత్ మొదటి నుంచీ ఒకే వైఖరితో ఉందని చెప్పారు. యుద్ధానికి ముగింపు రావాలని, అందుకు చర్చలు, దౌత్యమే మార్గమని స్పష్టం చేశారు. అయితే గత కొన్ని నెలలుగా భారత్ తన ప్రయత్నాలను మరింత పెంచిందని తెలిపారు.
"ఇన్నాళ్లూ మేం శాంతి కోసం వాదిస్తూ వచ్చాం. అయితే ఇటీవలి నెలల్లో దానికి మించి కొంత ఎక్కువగా మేం భాగస్వాములమయ్యాం. రష్యా, ఉక్రెయిన్ రెండింటితోనూ మాట్లాడుతున్నాం" అని జైశంకర్ చెప్పారు. ముఖ్యంగా రెండు దేశాల మధ్య వెంటనే పరిష్కరించగల అంశాలపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఇందులో మొదటగా బ్లాక్ సీలో నౌకల రాకపోకలకు భద్రత కల్పించే అంశాన్ని భారత్ తీసుకున్నట్లు జైశంకర్ చెప్పారు. ఉక్రెయిన్ నుంచి ధాన్యం ఎగుమతులు, ఇంధన సరఫరా వంటి అంశాలపైనా చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే ఒకరిపై ఒకరు దాడులు చేయకుండా ఉండే అవకాశాలపైనా చర్చిస్తున్నట్లు వెల్లడించారు. అంటే యుద్ధాన్ని ఒక్కసారిగా ఆపేయాలనే పెద్ద లక్ష్యంతో మాత్రమే కాకుండా, రెండు దేశాల మధ్య ఉన్న కొన్ని తక్షణ సమస్యలకు పరిష్కారం చూపించే దిశగానూ భారత్ ప్రయత్నాలు చేస్తున్నట్లు జైశంకర్ మాటలను బట్టి అర్థమవుతోంది.
ఈ పరిణామాలకు కొద్ది రోజుల ముందే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రధాని నరేంద్ర మోదీపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ యుద్ధానికి పరిష్కారం కనుగొనే విషయంలో మోదీకి మంచి ఆలోచనలు ఉన్నాయని పుతిన్ చెప్పారు. యుద్ధానికి ముగింపు పలకాలని మోదీ ప్రతి సమావేశంలోనూ ప్రస్తావిస్తుంటారని తెలిపారు. పరస్పరం అంగీకరించగల పరిష్కారం కోసం మోదీ ప్రయత్నిస్తున్నారని పుతిన్ పేర్కొన్నారు. అంతేకాదు, ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆంద్రి సిబిహా కూడా భారత్ ప్రతిపాదనపై ఇటీవల స్పందించారు. కాల్పుల విరమణకు సంబంధించి తమకు భారత్‌తో పాటు టర్కీ, ఈజిప్ట్, అమెరికా నుంచి ప్రతిపాదనలు వచ్చాయని చెప్పారు. వీటిలో భారత్ ప్రతిపాదన విస్తృతమైనదిగా ఉందని ఆయన పేర్కొన్నారు. బ్లాక్ సీ, ఇంధన మౌలిక వసతులకు సంబంధించిన అంశాలపై కాల్పుల విరమణను పరిశీలించేందుకు ఉక్రెయిన్ సిద్ధంగా ఉందని తెలిపారు.

# పేదల పాలిట పెన్నిధి సి ఎం అర్ ఎఫ్




**● మున్సిపల్ చైర్మన్**

**టీ మీడియా, అక్టోబర్ 4, పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలో పేద ప్రజల సంక్షేమానికి వారి కష్ట సుఖాల్లో తోడుగా నిలిచేందుకు ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉందని పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో పట్టణానికి చెందిన లబ్ధిదారు భీమిరెడ్డి సుభద్రమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన రూ 2 లక్షల చెక్కును ఆయన పంపిణీ చేశారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు చేయూత నిస్తుందని అందుకున్న అనంతరం లబ్ధిదారు భీమిరెడ్డి సుభద్రమ్మ మాట్లాడుతూ తమ కుటుంబానికి కొండంత అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డికి మున్సిపల్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ మాజీ మార్కెట్ డైరెక్టర్ మోతే రాములు రణధీర్ రెడ్డి మాజీ డైరెక్టర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీటు పొందినవిద్యార్ధిని అభినందన



**● రామ సహయం నరేష్ రెడ్డి**

**టి మీడియా , అక్టోబర్ 4, , తిరుమలాయపాలెం:**
తిరుమలయపాలెం మండల పరిధిలోని బచ్చోడు తండా గ్రామానికి చెందిన ధరావత్ రవి – సరోజ దంపతుల కూతురు అయిన స్పందన తీగల రాంమోహన్ రెడ్డి మెడికల్ కాలేజీ – సంగారెడ్డి కళాశాలలో లిఎంబీబీఎస్ ఏంట్రాన్స్ పరీక్ష ద్వారా సీటును పొంది అడ్మిషన్ తీసుకున్నాసందర్భంగా ఆమెను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా లికాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సాహయం నరేష్ రెడ్డి గారు మాట్లాడుతూ ఒక గిరిజన కుటుంబంలో జన్మించి ఎంబిబిఎస్ సీటును సాధించడం గొప్ప విషయమని, చదువులో ఉన్నతమైన శిఖరాన్ని అధిరోహించాలనీ, చదువుపై ఆమెకున్న ఆసక్తిని మెచ్చుకొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ధరావత్ కిసాన్ నాయక్, గూగులోత్ సురేష్ నాయక్, మాజీ సర్పంచ్ వట్టికూటి శేషగిరిరావు తదితరులు ఉన్నారు.

# కళ్యాణలక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ




**టి మీడియా , అక్టోబర్ 4, , ఖమ్మం రూరల్ :**
ఏదులాపురం మున్సిపాలిటీ లోని 31వ వార్డు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి, కళ్యాణలక్ష్మి– –షాదీ ముబారక్ చెక్కుల పంపిణీమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో, క్యాంపు ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి , కళ్యాణలక్ష్మి–– షాదీ ముబారక్ పథకాల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోత్ కిషోర్ నాయక్, కౌన్సిలర్ కడవ నవీన్, వెంపటి సురేష్, ఏపూరి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ వివిధ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆపదలో ఉన్న కుటుంబాలకు, కళ్యాణలక్ష్మి––షాదీ ముబారక్ ద్వారా వివాహం చేసుకునే అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# ఏపీలో 3 లక్షల ఇళ్లకు శ్రీకారం

నిర్మించేందుకు పైలట్ ప్రాజెక్ట్ చేపట్టారు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం సుమారు రూ.13.93 కోట్లు కాగా, పన్నులతో కలిపి సుమారు రూ.14 కోట్లుగా పేర్కొంటున్నారు. ఈ ప్రాజెక్టులో 100 ఇళ్లను సుమారు 25 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, మరో 77 ఇళ్లను దివ్యాంగులకు అనుకూలంగా సుమారు 32 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించే ప్రణాళిక ఉంది. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి సౌకర్యం కూడా కల్పించనున్నారు.
కేంద్రం, రాష్ట్రం కలిసి చేపడుతున్న ప్రాజెక్ట్
ఈ పైలట్ ప్రాజెక్ట్‌ను కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, జూ×=–జదీ=× రూర్కీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కలిసి చేపడుతున్నాయి. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం, ప్రాజెక్టు వ్యయంలో కేంద్రం, రాష్ట్రం రెండూ భాగస్వామ్యం వహిస్తున్నాయి. 3ఱ ప్రింటింగ్ యంత్రాల కొనుగోలు, సాంకేతిక పర్యవేక్షణ, నిర్మాణ పనులు తదితర అంశాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. బుర్రిపాలెం, ఒబులనాయుడుపాలెంలో చేపడుతున్న 177 ఇళ్ల నిర్మాణం పైలట్ ప్రాజెక్ట్ మాత్రమే. ఈ ప్రయోగం ద్వారా 3ఱ టెక్నాలజీతో గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లను ఎంత వేగంగా, నాణ్యతతో, సమర్థవంతంగా నిర్మించవచ్చో అంచనా వేయనున్నారు.

# 216 మంది లబ్ధిదారులకి రూ.1.02 కోట్ల సాయం

**● చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి**



**టి మీడియా, అక్టోబర్ 4, , ఖమ్మం రూరల్:**
పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు.ఖమ్మం రూరల్ మండలంలో 51 మంది లబ్ధిదారులకు రూ.50,05,500 విలువైన కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. అలాగే ఏదులాపురం మున్సిపాలిటీలో 70 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.23,66,500, ఖమ్మం రూరల్ మండలంలో 95 మందికి రూ.28,79,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ పథకాల ద్వారా మొత్తం 216 మంది లబ్ధిదారులకు రూ.1,02,51,000 మేర ఆర్థిక సాయం అందింది. సీఎంఆర్ఎఫ్ కిందనే 165 మందికి రూ.52,45,500 విలువైన చెక్కులు పంపిణీ చేయగా.. వారంతా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రుల్లో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలు, మధ్యతరగతి ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఎంతోఉపయోగపడుతుందన్నారు.
తమది ప్రజా ప్రభుత్వమని, గత పాలకుల కంటే రెండు మూడు రెట్లు ప్రజలకు లబ్ధి కలిగేలా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షులు బానోత్ కిషోర్ నాయక్, చింతపల్లి మాజీ సర్పంచ్ ముత్యం చిన్న కృష్ణరావు చింతపల్లి గ్రామా అధ్యక్షుడు పగిళ్ల మహేష్ అరెంపుల రామయ్య చింతపల్లి యూత్ అధ్యక్షుడు వల్లపు జేజికుమార్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గొంతులో బిస్కెట్ ఇరుక్కొని

**● ఏడాదిన్నర చిన్నారి మృతి**



**టీ మీడియా, అక్టోబర్ 4, మహబూబ్‌నగర్ :**
మహబూబ్‌నగర్ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. బిస్కెట్ తింటుండగా గొంతులో ఇరుక్కొని ఏడాది వయసున్న బాబు మృతిచెందాడు.వివరాల్లోకి వెళ్తే.. మూసాపేట మండలం సుర్తి తండాకు చెందిన మూడవత్ శ్రీను, మౌనిక దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. శనివారం రాత్రి పిల్లలు ఇంటి ముందు ఆడుకుంటుండగా.. తల్లి మౌనిక వారికి బిస్కెట్లు ఇచ్చి వంట చేసేందుకు ఇంట్లోకి వెళ్లింది. ఆ సమయంలో ఏడాది వయసున్న పిల్లాడు బిస్కెట్ తింటుండగా అది అనుకోకుండా గొంతులో ఇరుక్కుంది.గొంతులో బిస్కెట్ అడ్డుపడటంతో చిన్నారి శ్వాస తీసుకోవడానికి ఇబ్బందిపడి కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే గమనించి ఆటోలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించగా అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు.చిన్నారి మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఏడాది వయసులోనే బిడ్డను కోల్పోవడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం..

**● తెలంగాణ మహిళ దుర్మరణం**



**టీ మీడియా, అక్టోబర్ 4, హైదరాబాద్ బ్యూరో :**
అమెరికా లో జరిగిన రోడ్డు ప్రమాదం లో తెలంగాణకు చెందిన ఓ మహిళ మృతిచెందారు. ముందు వెళ్తున్న కారును వెనుక నుంచి వచ్చిన ట్రక్కు బలంగా ఢీకొట్టడంతో ఘోరం జరిగిపోయింది. ఆ కారులో ఉన్న తెలంగాణ మహిళ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. మరణించిన మహిళను మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలానికి చెందిన దారం సుప్రియ గా గుర్తించారు. ఈ ఘటనతో సుప్రియ కుటుంబంలో, మహబూబాబాద్ పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.వివరాల్లోకి వెళ్తే.. ఉద్యోగరీత్యా అమెరికాలోని మిస్సోరిలో నివసిస్తున్న 31 ఏళ్ల సుప్రియ.. ఇవాళ తెల్లవారుజామున (భారత కాలమానం ప్రకారం) కారులో వెళ్తున్నారు. అదే సమయంలో వారి వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన ఒక ట్రక్కు కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సుప్రియ అక్కడికక్కడే మృతిచెందింది. ఆమెతోపాటు కారులో ఉన్న మరో భారతీయ యువతికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. కాగా సుప్రియ భర్త కొడుమూరి రంజిత్, అత్తమామలు కొడుమూరి వెంకటేశ్వర్లు, రాధిక మహబూబాబాద్ పట్టణంలోని వీరభద్ర అపార్ట్‌మెంట్స్‌లో నివసిస్తున్నారు.ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని స్వదేశానికి తరలించే ఏర్పాట్లపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. సుప్రియ మరణ వార్త తెలియడంతో ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహణ లోపం

**● నవజాత శిశువుల వార్డులో కూలిన సీలింగ్**

**టీ మీడియా, అక్టోబర్ 4, జయశంకర్ భూపాలపల్లి :**
స్థానిక ప్రజలకు ప్రధాన ఆరోగ్య సంరక్షణ కేంద్రంగా ఉన్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా జనరల్ ఆసుపత్రిలో నిర్వహణ లోపాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రతిరోజూ వందలాది మంది వచ్చే ఆసుపత్రిలోని ??నవజాత శిశువుల ప్రత్యేక సంరక్షణ విభాగం (ఎస్?ఎన్?సీయూ) పైకప్పు నాలుగు రోజుల క్రితం కూలిపోయింది. ఆ సమయంలో ఆ విభాగంలో శిశువులు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటన ఆసుపత్రి భవనాల నిర్మాణ భద్రతపై ప్రశ్నలను లేవనెత్తింది.

## తప్పిన పెను ప్రమాదం

తక్కువ బరువు, ఇన్ఫెక్షన్లు, శ్వాసకోశ సమస్యలు, నెలలు నిండని, కామెర్లతో బాధపడే నవజాత శిశువులకు అత్యవసర చికిత్స అందించడానికి ఆసుపత్రి రెండవ అంతస్తులో 20 పడకలతో ఎస్?ఎన్?సీయూ ఏర్పాటు చేశారు. నాలుగురోజుల క్రితం ఈ విభాగంలోని పైకప్పులో కొంత భాగం కూలిపోయింది. అదృష్టవశాత్తూ ఆ సమయంలో గదిలో శిశువులు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ జనరల్ ఆసుపత్రికి ప్రతిరోజూ భారీ సంఖ్యలో ఔట్? పేషెంట్లు ఉంటారు. అధిక సంఖ్యలో ప్రసవాలు జరుగుతుంటాయి. భూపాలపల్లి జిల్లా నుంచే కాకుండా పొరుగున ఉన్న మహారాష్ట్రలోని సిరోంచా ప్రాంతం నుంచి కూడా ప్రజలు ఇక్కడ వైద్య సేవలు, ప్రసూతి సంరక్షణ కోసం వస్తుంటారు.

## వెలుగులోకి నిర్వహణ లోపాలు

భూపాలపల్లిలోని జనరల్ ఆసుపత్రిలో ఆర్థోపెడిక్స్, చర్మ, ముక్కు, గొంతు, పీడియాట్రిక్, గైనకాలజీ వంటి వివిధ విభాగాలకు చెందిన 15 మందికి



పైగా వైద్య అధికారులు ప్రతిరోజూ ఔట్ పేషెంట్ సేవలను అందించడానికి అందుబాటులో ఉంటారు. ఆసుపత్రికి ప్రతిరోజూ వందలాది మంది రోగులు వస్తుంటారు. ఈ అవసరాన్ని తీర్చడానికి భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్? ప్రత్యేక చొరవ తీసుకుని, ఖరీదైన రోగనిర్ధరణ పరీక్షలను ముఖ్యంగా సిటీ స్కాన్, ఎమ్?ఆర్?ఐ సేవలను పేదలకు ఉచితంగా అందుబాటులోకి తెచ్చారు. అయితే ఈ ప్రయత్నాలు ఉన్నప్పటికీ ఆసుపత్రిలో వివిధ నిర్వహణ లోపాలు వెలుగులోకి వస్తున్నాయి.

# మద్యం మత్తులో మైనర్ల డ్రైవింగ్

- విజయవాడలో

**ఒకే స్కూటీపై నలుగురి బీభత్సం**

**టీ మీడియా, అక్టోబర్ 4, విజయవాడ :**
విజయవాడ నగరంలో మైనర్ల డ్రైవింగ్ రోజురోజుకూ మితిమీరిపోతోంది. ట్రాఫిక్ నిబంధనలను పూర్తిగా బేఖాతరు చేస్తూ, ప్రాణాలను పణంగా పెడుతూ కొందరు మైనర్ యువకులు చేస్తున్న వీరంగం స్థానికులను, తోటి వాహనదారులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. తాజాగా నిన్న(శుక్రవారం) మధ్యాహ్నం నగర రోడ్లపై చోటుచేసుకున్న ఒక ఉదంతం మైనర్ల నిర్లక్ష్యానికి, బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోంది.
స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో నలుగురు మైనర్ యువకులు ఒకే స్కూటీపై ఎక్కారు. పూర్తిగా మద్యం మత్తులో ఉన్న ఆ యువకులు చిట్టినగర్ మీదుగా సితార సెంటర్ వైపు అత్యంత వేగంగా, నిర్లక్ష్యంగా దూసుకెళ్లారు. గంటకు సుమారు 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తూ, ఎదురుగా వస్తున్న వాహనాలకు అడ్డంగా వెళ్తూ రోడ్డుపై బీభత్సం



సృష్టించారు. అదుపు తప్పితే ప్రాణాలు పోతాయని తెలిసి కూడా జిగ్‌జాగ్‌గా డ్రైవింగ్ చేస్తూ రోడ్డుపై వెళ్లే వారిని హడలెత్తించారు. వీరు వెళ్తున్న తీరు చూసి తోటి వాహనదారులు భయంతో ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని పక్కకు తప్పుకోవాల్సి వచ్చింది.
ఇతర డ్రైవర్ల ప్రాణాలకూ ముప్పు
మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపడమే చట్టవిరుద్ధం కాగా ఏకంగా ఒకే బైక్‌పై నలుగురు కూర్చోవడం, పైగా మద్యం సేవించి అత్యంత వేగంగా ప్రయాణించడం పట్ల నగర ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి చర్యల వల్ల సదరు మైనర్ల ప్రాణాలకే కాకుండా, రోడ్డుపై వెళ్లే అమాయక కాలినడక బాటసారుల, ఇతర డ్రైవర్ల ప్రాణాలకూ ముప్పు వాటిల్లుతోందని వాపోతున్నారు.
నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ఇటువంటి ప్రమాదకర స్టంట్లు, మితిమీరిన వేగానికి తక్షణమే అడ్డుకట్ట వేయాలని విజయవాడ వాసులు కోరుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఇటువంటి ఘటనలపై తీవ్రంగా స్పందించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, మద్యం మత్తులో డ్రైవింగ్ చేసే వారిని పట్టుకునేందుకు ప్రత్యేక నిఘా ఉంచి, కఠినంగా పర్యవేక్షించాలని నగర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పాతబస్తీలో అర్ధరాత్రి హైడ్రామా..



- ఒక్కసారిగా భారీగా

**భద్రతా బలగాల ఎంట్రీ..!**

**టీ మీడియా, అక్టోబర్ 4, హైదరాబాద్ బ్యూరో :**
నగరంలోని చారిత్రాత్మక పాతబస్తీలో అర్ధరాత్రి వేళ ఒక్కసారిగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మక్కా మస్జిద్, చార్మినార్ పరిసర ప్రాంతాల్లో భారీగా భద్రతా బలగాలు మోహరించడంతో స్థానికులు కొంతసేపు ఆందోళనకు గురయ్యారు. అయితే ఇది ఎలాంటి నిజమైన ప్రమాదం కాదని.. అత్యవసర పరిస్థితుల్లో భద్రతా బలగాల సన్నద్ధతను పరీక్షించేందుకు నిర్వహించిన మాక్ డ్రిల్ అని అధికారులు స్పష్టం చేశారు. ఉగ్రవాద దాడులు లేదా ఇతర క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు భద్రతా బలగాలు ఎంత వేగంగా స్పందించగలవు? ప్రజలను సురక్షిత ప్రాంతాలకు ఎలా తరలించాలి? వివిధ విభాగాల మధ్య సమన్వయం ఎలా ఉండాలి? వంటి అంశాలను ప్రయోగాత్మకంగా పరీక్షించేందుకు ఈ విన్యాసాలు నిర్వహించారు.
తెలంగాణ కౌంటర్ టెర్రరిజమ్ విభాగానికి చెందిన ఆక్టోపస్ బృందంతో పాటు పలు ప్రధాన భద్రతా విభాగాలు, కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రత్యేక బృందాలు మాక్ డ్రిల్‌లో పాల్గొన్నాయి. ఒకవేళ ఉగ్రవాద దాడి లేదా ఇతర తీవ్రమైన అత్యవసర పరిస్థితి తలెత్తితే.. భద్రతా బలగాలు తక్కువ సమయంలో సంఘటనా స్థలానికి చేరుకోవడం, పరిస్థితిని అదుపులోకి తీసుకోవడం, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం వంటి చర్యలను ఎలా చేపట్టాలనే దానిపై సిబ్బంది సన్నద్ధతను అధికారులు పరిశీలించారు. అలాగే వివిధ భద్రతా విభాగాల మధ్య సమాచార మార్పిడి, సమన్వయం, సహాయక చర్యల నిర్వహణ వంటి అంశాలను కూడా ఈ మాక్ డ్రిల్‌లో పరీక్షించినట్లు తెలుస్తోంది.
రాత్రి వేళ ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా భద్రతా బలగాల కదలికలు కనిపించడంతో పాతబస్తీ పరిసరాల్లో కొంతసేపు ఉత్కంఠ నెలకొంది. మక్కా మస్జిద్, చార్మినార్ ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో సిబ్బంది కనిపించడంతో స్థానికులు ఏం జరుగుతోందోనని ఆందోళన చెందారు. అయితే కొద్దిసేపటికే ఇది భద్రతా సన్నద్ధతను పరీక్షించేందుకు నిర్వహించిన మాక్ డ్రిల్ మాత్రమేనని స్పష్టత రావడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. దేశ భద్రతకు సంబంధించిన అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించడంతో పాటు.. వివిధ భద్రతా విభాగాలు సమన్వయంతో పనిచేసే సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచడమే ఈ విన్యాసాల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ముఖ్యంగా ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇలాంటి మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# పీఆర్సీ జాప్యంపై ఉద్యోగ,ఉపాధ్యాయుల్లో అసంతృప్తి






- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు
- యూటీఎఫ్ 13వ మండల మహాసభ

**టీ మీడియా,అక్టోబర్04,(సింగరేణి)కారేపల్లి:**
ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై తీవ్ర అసంతృప్తి నెలకొందని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు అన్నారు.పీఆర్సీ అమలులో మరింత కాలయాపన చేయకుండా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.సింగరేణి మండల యూటీఎఫ్ 13వ మహాసభ శనివారం నిర్వహించారు.మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ రెండో పీఆర్సీ అమలులో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోందని విమర్శించారు.ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్లలో నెలకొన్న అసంతృప్తిని తొలగించాలంటే పీఆర్సీని వెంటనే ప్రకటించాలని కోరారు.పీఆర్సీ ఇప్పటికే సుమారు 40 నెలలుగా ఆలస్యమైందని,గతంలో ఇంతటి జాప్యం జరగలేదన్నారు.ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం సరికాదన్నారు.ఉద్యోగులు కూడా సమాజంలో భాగమేనన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు.సమస్యల పరిష్కారంలో ఇదే విధమైన జాప్యం కొనసాగితే రానున్న ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం తక్షణమే పీఆర్సీ ప్రకటించడంతో పాటు సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులు,పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు నిర్ణీత కాలపట్టిక రూపొందించి అమలు చేయాలని కోరారు.మహాసభకు ముందుగా యూటీఎఫ్ ఉద్యమ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం యూటీఎఫ్ పూర్వ అధ్యక్షుడు నాగటి నారాయణకు ఘనంగా నివాళులర్పించారు.మహాసభలో జిల్లా నాయకులు బానోత్ రాందాస్,రాంబాబు,ఉద్దండ్,సురేష్‌తో పాటు కేవీ కృష్ణారావు,మంగీలాల్,నాగలక్ష్మి,నాగేశ్వరరావు,ఫణికుమార్,రాములు,సంతూలాల్,రాంబాబు,రమేష్,కృష్ణ,పవన్ కళ్యాణ్,దీప,టీ.బహదూర్ లాల్,సునీత,కమల,సామ్రాజ్యలక్ష్మి,రాజ్యలక్ష్మి,లక్ష్మి,ఉషారాణి,సోమయ్యాచారి,రామకృష్ణ,తులసీదాస్,మురళి,జీ.హేమ తదితరులు పాల్గొన్నారు.

**యూటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక**
మహాసభ సందర్భంగా సింగరేణి మండల యూటీఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా కేవీ కృష్ణారావు,ప్రధాన కార్యదర్శిగా బానోత్ మంగీలాల్ ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా ఆర్.నాగలక్ష్మి, ఎస్.పవన్ కళ్యాణ్,కోశాధికారిగా ఏటుకూరి నాగేశ్వరరావు,మండల ఆడిటర్‌గా దార రాంబాబు,ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా మద్దినేని నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా పీ.రామారావు, జీ.సంతూలాల్, ఎన్.శివకోటి,కే.నరేంద్ర, ఎ.సుజాత, జీ.కిరణ్, బీ.బాలకృష్ణ, ఎస్.స్రవంతి, జీ.వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు.

# మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ చేయూత



- 50 కేజీల బియ్యం అందజేత

**టీ మీడియా,అక్టోబర్04,సింగరేణి(కారేపల్లి):**
ఖమ్మం జిల్లా సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన మూడ్ లక్ష్మా ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు చేయూతనందించారు.మాదారం బీఆర్ఎస్ గ్రామ,మండల కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న వ్యక్తిని కోల్పోయిన నేపథ్యంలో ఆ కుటుంబానికి అవసరమైన సమయంలో అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సాయం అందించినట్లు పార్టీ నాయకులు తెలిపారు.సామాజిక బాధ్యతలో భాగంగా నిరుపేద,ఆపదలో ఉన్న కుటుంబాలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాదారం గ్రామ శాఖ అధ్యక్షుడు కిలారి వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీటీసీ అజ్మీర రవి,8వ వార్డు సభ్యుడు పాయం మునేందర్,బర్మావత్ కోటి,బర్మావత్ వీరన్న,బర్మావత్ వంశీ,రవి,లాలు,మోతిలాల్, రమేష్,మురళి,బిక్కు,శ్రీకాంత్,దేవా,భాను తదితరులు పాల్గొన్నారు.

# కాంపౌండ్ వాల్ నిర్మాణంలో నాణ్యత లోపం



**టీ మీడియా, అక్టోబర్ 4 ,ఆత్మకూరు:**
ఆత్మకూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు నాసిరకంగా జరుగుతున్నాయని సీపీఎం మండల కార్యదర్శి ఎస్. రాజు ఆరోపించారు.శుక్రవారం ఆయన కాంపౌండ్ వాల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయమైన ఎంపీడీవో కార్యాలయం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నాణ్యత లేని సిమెంట్ ఇటుకను వినియోగిస్తున్నారని ఆరోపించారు. బలమైన ఇటుకకు బదులు తక్కువ నాణ్యత ఉన్న సిమెంట్ ఇటుక వాడటం వల్ల గోడ త్వరగా పాడయ్యే ప్రమాదం ఉందన్నారు.అంతేకాకుండా పనుల్లో కూడా నాణ్యత లోపించిందని విమర్శించారు. గోడలో పగుళ్లు వచ్చే అవకాశం ఉందన్నారు ఇది ప్రజాధనం దుర్వినియోగం అని, అధికారులు వెంటనే స్పందించి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో నిర్మించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోండి



**టీ మీడియా .అక్టోబర్ 4 .అమరచింత:**
వనపర్తి జిల్లా అమరచింత పట్టణంలోని పట్టభద్రుల ఓటు హక్కు నమొదు కార్యక్రమంలో పట్ట భద్రులు నమొదు కార్యక్రమను బి. జే. పి జిల్లా ఉపాధ్యక్షులు మేర్వ రాజు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వీధ విష్ణు పారుపల్లి ఊశన్న క్యామ భాస్కర్ యం. విజయ్ యాదవ్ దుబాయ్ వెంకటేష్ కటికే రాజెధర్ మేర్వ అనిల్ దేవకోండ పాండు సోషల్ మీడియా ఇన్చార్జి కోంగరి క్రృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు ఈ అవకాశాన్ని అమరచింత పట్టణంలోని 2023 నాటికి డిగ్రీ పూర్తి అయిన పట్ట భద్రులు మరియు ప్రభుత్వ ఉద్యోగులు గత పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు హక్కు వున్న వారు కూడా నూతన గా ఓటును నమొదు చేసుకోవాలి అని జిల్లా ఉపాధ్యక్షులు మేర్వ రాజు కోరారు .మీ ఓటు నమోదును బి. జె. పి సోషల్ మీడియా వారియార్ కోంగరి క్రృష్ణ మూర్తి నమోదు తో చేసుకోవాలని కోరారు.

# ప్రివిలేజ్ ఫీజు బాదుడు

(మొదటి పేజీ తరువాయి)
కానున్నాయి.
ఇప్పటికే తీవ్ర నష్టాల్లో ఉంటే మళ్లీ ఫీజులా?
వైన్స్‌లకు పర్మిట్ రూములు, బెల్ట్ షాపులతో ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఇది చాలదన్నట్టు ప్రభుత్వం కొత్త బార్లకు అనుమతులు ఇచిందని బార్ అండ్ రెస్టారెంట్స్ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జీ దామోదర్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. లైసెన్సు ఫీజు రూపేణా ఏటా ప్రభుత్వానికి రూ.33 లక్షల నుంచి రూ.56 లక్షల వరకు చెల్లిస్తున్నామని, ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చే 'ప్రివిలేజ్ ఫీజు'తో తమపై అదనంగా రూ.30 లక్షల భారం పడుతుందని వాపోయారు. గతంలో ఎప్పుడూ లేని ఇలాంటి ఫీజులను ఇప్పుడే ఎందుకు వసూలు చేయబోతున్నారని, ఇలాగైతే తమ బిజినెస్ ఎలా నడవాలని ప్రశ్నిస్తున్నారు.
ఆబ్కారీ భవన్ ముట్టడికి పిలుపు
ప్రివిలేజ్ ఫీజును రద్దు చేయాలన్న డి మాండ్‌తో సోమవారం ఉదయం ఆబ్కారీ భవన్‌ను ముట్టడించి, ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు బార్ అండ్ రెస్టారెంట్స్ ఓనర్స్ అసోసియేషన్ వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బార్ల యజమానులంతా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపు నిచ్చింది. ధర్నాపై ప్రభుత్వం నుంచి ఎ లాంటి స్పందన లేకుంటే నిరాహార దీక్షల కు దిగుతామని, తమ డిమాండ్ నెరవేరేవరకు రాష్ట్రంలోని అన్ని బార్ అండ్ రెస్టారెంట్లను మూసివేస్తామని స్పష్టం చేసింది.